సంపుటి :02 సంచిక :106 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

Voice of the people

www.aksharadarbar.com

గురువారం 12, జూన్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 26

గరిష్ఠం : 32

- మెడికల్ కాలేజీ హాస్టల్ మెస్ పై కూలి పెద్ద పేలుడు
- ఇదే ఫ్లైట్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ
- ఫ్లైట్ లో 242 మంది ప్రయాణికులు..
- వీరిలో 169 మంది భారతీయులు, మిగతావారు విదేశీయులు..
- 241 మంది మృత్యువాత
- ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ

అది అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ విమానాశ్రయం. ఇద్దరు పైలట్లు, 10 సిబ్బంది సహా 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా ప్రయాణీకుల విమానం బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787 గురువారం మధ్యాహ్నం బయల్దేరింది. బయల్దేరిన కొద్దిసేపటికే మేఘానినగర్ లోని ఓ మెడికల్ కాలేజీపై కుప్పకూలింది. సుదూర ప్రాంతానికి వెళ్లే విమానం కావడంతో ఫ్లైట్ లో వేలాది టన్నుల ఇంధనం ఉంది. ఫ్లైట్ ఢీకొన్న సమయంలో పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది. ఆ ప్రాంతంలో అగ్ని కీలలు ఎగసిపడ్డాయి. దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. స్థానికులు ఏమైందో తేరుకునేలోపే వందలాది ప్రాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఘటనా స్థలంలో పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. భారత విదేశాంగశాఖ ప్రమాద ఘటనలో భారీగా మరణాలు సంభవించాయని ప్రకటించింది. కానీ, ఎంతమంది మృతులు..అనే అంశంపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. ఘటనా స్థలాన్ని పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్నాయుడు సందర్శించారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. – అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి

05

| మొత్తం ప్రయాణికులు | భారతీయులు | బ్రిటన్ పౌరులు | పోర్చుగల్ | కెనడా | సిబ్బంది |
|---|---|---|---|---|---|
| 242 | 169 | 53 | 7 | 1 | 12 |



అంతులేని విషాదం

# ప్రాణాలు ఆహుతి

## అహ్మదాబాద్ లో కూలిన ఎయిర్ఇండియా విమానం



## కేసీఆర్ ను కలిసిన ఎర్రబెల్లి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిశారు. అమెరికా పర్యటన ముగించుకుని తెలంగాణకు చేరుకున్న దయాకర్ రావు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ ను కలిసి తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు తెలిసింది. కొద్ది రోజుల క్రితం మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులను దయాకర్ రావు హైదరాబాద్ లో పరామర్శించారు. - అక్షరదర్బార్, పాలకుర్తి

# టార్గెట్ ఎర్రబెల్లి

- అవమాన భారంతో రాజకీయాల్లోకి వచ్చా
- విద్యార్థినిలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీకి ఎవరినీ హాజరు కాకుండా చేశారు
- డబుల్ బెడ్ రూమ్స్ కు భూమి కొని ఇస్తే ప్రారంభానికి దూరం పెట్టారు

- గుర్తూరులో భూమి రిజిస్ట్రేషన్ అడ్డుకున్నారు
- ప్లాన్ ఏ ఫెయిల్ తో ప్లాన్ బీ అమల్లో పెట్టాను
- యశస్విని, నేను తల్లి కూతురులా ఉంటాం
- ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి చేస్తున్నాం
- స్థానిక ఎన్నికల్లో పార్టీ కేడర్ కళ్లలో ఆనందం చూస్తాం
- డిలిమిటేషన్ లో పాలకుర్తి మహిళకు రిజర్వ్ కానుంది
- దయాకర్ ఎక్కడ పోటీ చేస్తే ప్రత్యర్థిగా నేను అక్కడే పోటీ చేస్తా
- మా పార్టీలోనూ కొందరు కోవర్ట్ లు ఉన్నారు
- మీడియాతో చిట్ చాట్ లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

సామాజిక సేవలో భాగంగా ఎదురైన అవమానభారంతో తాను రాజకీయాల్లోకి వచ్చాను. తొర్రూరు మండలంలోని విద్యార్థినిలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ను సహా ప్రజా ప్రతినిధులను ఎవరినీ రాకుండా చేశారు. చర్లపాలెం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం తాము భూమి కొనుగోలు చేసి ఇస్తే ప్రారంభ కార్యక్రమానికి కూడా తమను దూరంగా పెట్టారు. గుర్తూరు గ్రామం వద్ద భూమిని కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ కాకుండా అడ్డుకున్నారని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పరోక్షంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఉద్దేశించి అన్నారు. చివరకు పాలకుర్తి నియోజకవర్గం నుంచి తనకు పోటీ చేసే అవకాశం లభించకపోవడంతో తన కోడలు యశస్వినిరెడ్డిని ఎన్నికల బరిలో దింపి ప్లాన్ బీ అమలు చేసినట్లు చెప్పారు. డిలిమిటేషన్ లో పాలకుర్తి నియోజకవర్గం మహిళలకు రిజర్వు కానుందని, పాలకుర్తి నుంచి మళ్లీ యశస్విని పోటీ చేస్తారని, తాను ఎర్రబెల్లి దయాకర్ రావు ఎక్కడి నుంచి పోటీ చేస్తే ప్రత్యర్థిగా అక్కడి నుంచే బరిలో దిగుతానని అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అయిన తర్వాత తొలిసారి హనుమకొండలోని ఓ కన్వెన్షన్ హాల్ లో గురువారం ఝాన్సీరెడ్డి మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడారు. ఇంకా ఏమన్నారంటే ఆమె మాటల్లో... - అక్షరదర్బార్, వరంగల్

02



# పిల్లలు పనిలో కాదు.. బడిలో ఉండాలి

***సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాజు**

అక్షరదర్బార్, భూపాలపల్లి : చిన్నపిల్లలు ఉండాల్సింది బడిలో కాని పనిలో కాదని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ నాగరాజు అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. చిన్న పిల్లలు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఐక్య రాజ్య సమితి తీసుకున్నటువంటి ఈ నిర్ణయంతో యావత్తు ప్రపంచం బాల కార్మిక నిర్మూలన కోసం కదులుతుందని తెలిపారు. బాలకార్మిక నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా నడవాలని అన్నారు. పాఠశాల ఆవరణంలో జడ్జి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే అక్షయ, సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనందరావు, ఎండి రఫీక్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న, సరోత్తంరెడ్డి, శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.








# టార్గెట్ ఎర్రబెల్లి

**అవమాన భారంతో రాజకీయాల్లోకి వచ్చా**

## దయాకర్ రావు ఎక్కడ పోటీ చేస్తే.. ప్రత్యర్థిగా నేను అక్కడే పోటీ చేస్తా..

- విద్యార్థినిలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీకి ఎవరినీ హాజరు కాకుండా చేశారు
- డబుల్ బెడ్ రూమ్స్ కు భూమి కొని ఇస్తే ప్రారంభానికి దూరం పెట్టారు
- గుర్తూరులో భూమి రిజిస్ట్రేషన్ అడ్డుకున్నారు
- ప్లాన్ ఏ ఫెయిల్ తో ప్లాన్ బీ అమల్లో పెట్టాను
- యశస్విని, నేను తల్లి కూతురులా ఉంటాం
- ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి చేస్తున్నాం
- స్థానిక ఎన్నికల్లో పార్టీ కేడర్ కళ్లలో ఆనందం చూస్తాం
- డిలిమిటేషన్ లో పాలకుర్తి మహిళకు రిజర్వ్ కానుంది
- మా పార్టీలోనూ కొందరు కోవర్ట్ లు ఉన్నారు
- మీడియాతో చిట్ చాట్ లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

**అక్షరదర్బార్, వరంగల్:**

సామాజిక సేవలో భాగంగా ఎదురైన అవమానభారంతో తాను రాజకీయాల్లోకి వచ్చాను. తొర్రూరు మండలంలోని విద్యార్థినిలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ను సహా ప్రజా ప్రతినిధులను ఎవరినీ రాకుండా చేశారు. చర్లపాలెం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం తాము భూమి కొనుగోలు చేసి ఇస్తే ప్రారంభ కార్యక్రమానికి కూడా తమను దూరంగా పెట్టారు. గుర్తూరు గ్రామం వద్ద భూమిని కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ కాకుండా అడ్డుకున్నారని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పరోక్షంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఉద్దేశించి అన్నారు. చివరకు పాలకుర్తి నియోజకవర్గం నుంచి తనకు పోటీ చేసే అవకాశం లభించకపోవడంతో తన కోడలు యశస్వినిరెడ్డిని ఎన్నికల బరిలో దింపి ప్లాన్ బీ అమలు చేసినట్లు చెప్పారు. డిలిమిటేషన్ లో పాలకుర్తి నియోజకవర్గం మహిళలకు రిజర్వు కానుందని, పాలకుర్తి నుంచి మళ్లీ యశస్విని పోటీ చేస్తారని, తాను ఎర్రబెల్లి దయాకర్ రావు ఎక్కడి నుంచి పోటీ చేస్తే ప్రత్యర్థిగా అక్కడి నుంచే బరిలో దిగుతానని అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అయిన తర్వాత తొలిసారి హనుమకొండలోని ఓ కన్వెన్షన్ హాల్ లో గురువారం ఝాన్సీరెడ్డి మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడారు. ఇంకా ఏమన్నారంటే ఆమె మాటల్లో...

### - మంత్రి అయ్యాక...

2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రి అయ్యారు. అప్పటికే అనేక సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా సామాజిక సేవలో ఉన్న తమకు దయాకర్ రావు మంత్రి అయిన తర్వాత అవమానాలు మొదలయ్యాయి. తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం తాము భూమి కొనుగోలు చేసి ఇచ్చాము. ఇళ్లు నిర్మించాక 2023లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారం రోజుల ముందు సమాచారం ఇచ్చారు. అమెరికాలో ఉన్న తాము ఎలాగూ రాలేమని ముందుగా చెప్పకుండా సమయానికి మెసేజ్ ఇచ్చారు. చర్లపాలెంలో తాము కొనుగోలు చేసి ఇచ్చిన స్థలంలో నిర్మించిన డబుల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రాంగణానికి తమ పేరు పెడతామని కూడా పెట్టలేదు. అలాగే 2023లో తొర్రూర్ లోని పాఠశాలలో విద్యార్థినిలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయాలని నిర్ణయించి జిల్లా కలెక్టర్ సహా స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చాము. అయితే కలెక్టర్ సహా ప్రజా ప్రతినిధులను ఎవరిని కూడా కార్యక్రమానికి హాజరు కాకుండా చేశారు. చివరకు పంపిణీ కార్యక్రమంలో టీచర్లు కూడా పాల్గొనలేదు. ఈ ఘటన కలిసివేసింది. అవమానంగా భావించాం. గుర్తూరు గ్రామంలో భూమిని కొనుగోలు చేస్తే కొన్నేళ్లదాక రిజిస్ట్రేషన్ కాకుండా అడ్డుకున్నారు. ఇలాంటి వాటితో తన భర్తకి ఇష్టం లేకపోయినా రాజకీయాల్లోకి రావడం జరిగింది. చివరకు తాను పోటీ చేయడానికి పారసత్వం అడ్డంకి రాగా కోడలు యశస్వినిరెడ్డిని బరిలోకి దింపడం జరిగింది.

### - ఇద్దరం ఒకటే

అత్త కోడలు మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారంలో నిజం లేదు. యశస్విని రెడ్డి, నేను ఇద్దరం ఒకటే. కలిసే నిర్ణయం తీసుకుంటాం. తల్లి కూతురులా ఉంటాం. కొందరు మమ్మల్ని దయ్యాలుగా చూపుతున్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే పెద్ద మొత్తంలో నిధులను ప్రభుత్వం నుంచి సాధించాం. త్వరలో జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేడర్ కళ్లలో ఆనందం చూస్తాం. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పదేళ్లలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కేడర్ కు ఆనందం కరువైంది. ఈసారి స్థానిక ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను, మద్దతుదారులను గెలిపించుకుంటాం. మా పార్టీలో కొందరు కోవర్టులు ఉన్నారు. వారిపై నిఘా పెట్టి జాగ్రత్తగా నడుచుకుంటున్నం.

### - దయాకర్ పై పోటీ చేస్తా

**నియోజకవర్గాల పునర్విభజనలో పాలకుర్తి మహిళలకు రిజర్వు కానుంది. దీంతో దయాకర్ రావుకు ఇక్కడి నుంచి పోటీ చేసే అవకాశం ఉండదు. అందుకే వర్ధన్నపేట నియోజకవర్గంపై దృష్టి పెట్టాడు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి మళ్లీ యశస్విని రెడ్డి పోటీ చేస్తారు. నేను దయాకర్ రావు వర్ధన్నపేట నుంచి లేదా ఇంకెక్కడి నుంచి పోటీ చేసినా ప్రత్యర్థిగా అక్కడి నుంచి బరిలోకి దిగుతా.**

# భూ నిర్వాసితులకు త్వరితంగా పరిహారం

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

అక్షరదర్బార్, వరంగల్: ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూముల అప్పజెప్పిన భూ నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో రాజీవ్ మెగా టౌన్ షిప్ లే అవుట్ అనుమతుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో గొర్రెకుంట, ఏనుమాముల, ఖిలా వరంగల్, ఉర్సు మండలాల్లోని గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులకు



పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పరిహారాన్ని త్వరితంగా చెల్లించాలని అధికారులను ఆదేశించారు.కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో ప్రభుత్వం భూపట్టాలు అందజేసిన 863 మందికి బ్రాజీవ్ మెగా టౌన్షిప్ ఏర్పాటు నిమిత్తం వెంటనే లేఅవుట్ అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**




అక్షరదర్బార్, హనుమకొండ: ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసుల్లో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరు వర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎవరైనా తమ కేసుల్లో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## మూడు రోజులు వర్షాలు

**ఉమ్మడి వరంగల్ జిల్లాపై ప్రభావం**

అక్షర దర్బార్, ప్రధాన ప్రతినిధి: బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణశాఖ ప్రకటించింది. గంటకు 40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నది. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలో వర్షపు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. శనివారం జయశంకర్ భూపాల పల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. ఆదివారం జయశంకర్ భూపాల పల్లి, ములుగు, మహబూబాబద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయి.



# నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన
- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- న్యూశాయంపేట పోచంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభం



అక్షరదర్బార్, హనుమకొండ: భావితరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ న్యూశాయంపేటలోని పోచంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, విద్యాశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఎంపీ, కలెక్టర్ మొక్కలు నాటి నీళ్ళు పోశారు. పాఠశాల ఆవరణలోని మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు, ముందు తరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరికీ విద్య అనేది అందుబాటులో ఉండాలన్నారు. సాధారణమైన విద్య కాకుండా నాణ్యమైన విద్యా బోధనా అందుబాటులో ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు కనిపెట్టుకొని ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని, క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల నిబద్ధత, జవాబుదారితనం ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థుల చదువులతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయులు సన్నద్ధమై పాఠ్యాంశాలను బోధించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని, ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన సాగుతున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలన్నారు. ప్రతి తరగతి గదిలో ప్యానెళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 135 పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా కంప్యూటర్ బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణతో విద్యార్థులలో పురోగతి కనిపిస్తుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం విజన్- మిషన్ తో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ఇస్తున్నట్లు చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పులయ్య, ఎంఈఓ మనోజ్ కుమార్, కాజీపేట పురుషోత్తం, శ్రావణ్ కుమార్, ఉపేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాధ, తదితరులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేపాకలో బడి బాట



అక్షర దర్బార్,రేగొండ :మండలంలోని రేపాక అంగన్వాడీ సెంటర్లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని గురువారం అంగన్వాడీ టీచర్లు సుమలత,రమ, శంకరమ్మ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులకు మానసిక శారీరక వృద్ధి, వ్యాధి నిరోధక టీకాలు కేంద్రాలలో వేపిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం, ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు. సామూహిక అక్షరాభ్యాసాలు, పాలు, గుడ్డు ఒకపూట సంపూర్ణ ఆహారం అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్నామని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శిని తిట్టిన వ్యక్తిపై ఫిర్యాదు



అక్షర దర్బార్, శాయంపేట : పంచాయతీ కార్యదర్శిని అసభ్యకరంగా ఫోన్లో బూతులు తిట్టిన వ్యక్తిపై శాయంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంఘటన శాయంపేట మండలం తహరాపూర్ గ్రామంలో నెలకొంది. పంచాయతీ కార్యదర్శి అజయ్ తెలిపిన వివరాల ప్రకారం,, గత మూడు ఏళ్లుగా తహరాపుర గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా నిర్వహిస్తున్నానని వెల్లడించారు. కాగా అదే గ్రామానికి చెందిన పిట్ట సుమన్ అను వ్యక్తి బుధవారం రోజున ఫోన్ చేసి గ్రామంలోని కుమ్మరి కుంటలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయని తెలుపగా దానికి నేను స్థానిక ఎమ్మార్వో ఫిర్యాదు చేయాలని సూచించానని తెలిపారు. దీంతో ఆగ్రహానికి గురైన సదరు పిట్ట సుమన్ అసభ్యకరంగా బూతులు తిట్టి విధులకు ఆటంకం కలిగించాడని పేర్కొన్నారు. దీంతో విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో కలిసి శాయంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## పిడుగుపాటుతో గేదె మృతి



అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి : మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన రైతు ధ్యాగ రమేష్ కు చెందిన పాడి గేదె మంగళవారం సాయంత్రం పిడుగుపాటుతో మృతి చెందింది. మృతి చెందిన గేదె సుమారు రూ.50 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు రమేష్ విజ్ఞప్తి చేశారు.

## రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి




అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు రక్తం అందించడం కోసం ఐటీ మాస్టర్ యాజమాని శంకర్, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయూ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీ మాస్టర్ క్యాంపస్ లో ఈ నెల 14న ఏర్పాటు చేస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యాము తెలిపారు. .

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్**



అక్షర దర్బార్, ఆత్మకూర్: మండల కేంద్రంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ళ కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు రేవూరి జయపాల్ రెడ్డి పరికిరాల వాసు ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్ మండల వార్కింగ్ అధ్యక్షులు బరుపట్ల కిరీటి,నాయకులు నాగెల్లి కిరణ్,బరుపట్ల రాజు పాపని శ్రీను, సంగె మహేందర్, జన్నారపు కరుణాకర్,వడ్డేపల్లి వేణు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బరుపట్ల అయ్యోధ్య .నాయకులు పాల్గొన్నారు.

# నెరవేరుతున్న పేదల సొంతింటి కల

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్**



అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోశారు. కార్యక్రమంలో కుంకుమేశ్వర అలయకమిటి చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవ రెడ్డి, 9 వ వార్డ్ ఇంచార్జ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దార్న వేణుగోపాల్, సిలువేరు చిరంజీవి, వెలదండి సురేష్, 9 వార్డ్ అఫిసర్ బాషబోయిన మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ ప్రదీప్ రెడ్డి**



అక్షర దర్బార్, భీమదేవరపల్లి : వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నందున రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లొద్దన్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచి వడబోసిన నీటినే తాగాలన్నారు. దోమలు దరిచేరకుండా దోమ నిరోధకాలు, దోమ తెరలు వాడాలని తెలిపారు. చిన్నపాటి జ్వరం వచ్చినా వెద్యులను సంప్రదించాలని కోరారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ ప్రదీప్ రెడ్డి సూచించారు.

# ఉద్యమకారుడికి ఇందిరమ్మ ఇల్లు



అక్షర దర్బార్, చెన్నారావుపేట : కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పాపయ్య పేట గ్రామ అధ్యక్షుడు కంచ ప్రభాకర్ అన్నారు. గురువారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన నర్సంపేట డివిజన్ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొక్కల నరసింహారావు -మౌనిక కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి రాజు అందజేశారు. ఈ సందర్భంగా కంచ ప్రభాకర్ మాట్లాడుతూ.. బొక్కల నరసింహారావు పీడీఎస్ యూ విద్యార్థి సంఘ నాయకుడిగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ మేడి సంతోష్ కుమార్ అబ్బదాసి సదాకర్, అబ్బదాసి యాకయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కన్నం సందీప్, మండల యూత్ నాయకులు మేడి సాయి, వినోద్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కన్నం కుమార్, కాంగ్రెస్ యువ నాయకుడు గుండె చంటి తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్లపల్లి ఎస్సై.. మాకు ఆదర్శం..

- మొట్లపల్లి ఎన్సీసీ విద్యార్థుల ఆకాంక్ష?
- ఎన్సీసీ శిక్షణలో రాటుదేలుతున్న మొట్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
- పోలీస్ కావాలన్నదే వారి లక్ష్యం
- సహకరిస్తున్న హెచ్ఎం, ఎస్సై, ఎంఈవో
- అభినందిస్తున్న గ్రామస్తులు

**అక్షర దర్బార్, మొగుళ్లపల్లి:**

ప్రభుత్వ బడులంటేే చిన్నచూపు ఉన్న నేటి రోజుల్లో.. అందుకు విరుద్ధంగా ప్రభుత్వ బడుల్లో చదువుకుంటూ.. భవిష్యత్తులో పోలీస్ అధికారి కావాలనే దృఢ సంకల్పంతో.. ముందుకు సాగుతున్న ఎన్సిసి విద్యార్థుల ఆకాంక్షయే... నేటి 'అక్షర దర్బార్" కథనం.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం మెరుగైన విద్యను అందించేందుకు పటిష్ట కార్యాచరణ చేపట్టింది. అందులో భాగంగానే ప్రభుత్వ బడులలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల వసతులను క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసింది అయినా.. ఆశించినంత స్థాయిలో ప్రభుత్వ బడిలో విద్యార్థులు చేరలేకపోతున్నారు దీన్ని అధిగమించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అనేక రకాలుగా వినూత్నమైన శైలితో విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు గ్రామాలలో "బడిబాట" పట్టారు. ప్రభుత్వ బడుల్లో వసతులపై తల్లిదం డ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించి పాఠశా లల్లోనే చేరే విధంగా తల్లిదండ్రులను ప్రభుత్వ ఉపాధ్యాయులు అభ్యర్థిస్తున్నారు. ప్రైవేటు పనులలో కాకుండా పూర్తిస్థాయిలో ప్రభుత్వ పాఠశాల స్థాయి నుండి పీజీ వరకు ప్రభుత్వ చేయూత తోటే చదివి ఎస్సై ఉద్యోగం సాధించాడు మొగుళ్ళపల్లి ఎస్సై బోరగల అశోక్.

హుజురాబాద్ మండలం ఇప్పల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బొరగల అశోక్ ది సామాన్య మధ్యతరగతి కుటుంబం. ప్రాథమిక విద్యాభ్యాసం అంతా స్వగ్రామమైన ఇప్పల నరసింగాపురం గ్రామంలో చదివి పైచదువులు సైతం ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకుంటూ 2014 ఎస్సైగా ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తెచ్చాడు. గతేడాది నుంచి మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టి.. సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్నారు. మండల వ్యాప్తంగా ఎస్సై బొరగాల అశోక్ విద్యార్థులతో పాటు యువకులతో స్నేహభావం ఏర్పడింది. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు పోలీస్ కావాలనే ఉద్దేశంతో.. ఎన్సీసీలో చేరి మొట్లపల్లి హెచ్ఎం లింగాల కుమారస్వామి దగ్గర శిక్షణ తీసుకుంటున్నారు.

### పోలీస్ కావాలని ఎన్సీసీలో చేరాను

**తనుగుల రాజ్ కుమార్, విద్యార్థి**



ప్రభుత్వ బడులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నారు. ఇంగ్లీష్ కూడా నేర్పించడంతో చాలా సంతోషంగా ఉంది. పోలీస్ కావాలని ఉద్దేశంతో ఎన్సీసీలో జాయిన్ అయ్యాను. హెచ్ఎం లింగాల కుమారస్వామి ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నా. భవిష్యత్తులో ఎస్సై కావాలన్నదే నా లక్ష్యం.

### పోలీస్ ఉద్యోగం నా లక్ష్యం

**నర్రావుల రాకేష్, విద్యార్థి**



నేను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నా. ఉచిత పుస్తకాలతో పాటు యూనిఫామ్స్, మంచి ఆహారం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన సాయంత్రం క్రీడలు అహ్లాదకరమైన క్రీడా ప్రాంగణం నాకు చాలా బాగా నచ్చింది.. జా తీయ జెండా ఆవిష్కరణ సందర్భంగా జరిగే పరేడ్ అంటే నాకు చాలా ఇష్టం. అందుకే పోలీస్ కావాలన్నదే నా కల.

### ఎన్ సీసీ అంటే ఇష్టం

**మారెపల్లి అక్షర, విద్యార్థిని**



మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో చదువుతున్నాను. నాకు ఎన్సీసీ అంటే చాలా ఇష్టం. ఎన్సీసీ ద్వారా భవిష్యత్తులో పోలీసు అధికారి కావాలనేది నా లక్ష్యం. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించారు. నేను ఉన్నత చదువులు కూడా ప్రభుత్వ విద్యాలయాల్లో చదవాలన్నది నా కోరిక.

### ఎన్సీసీ ద్వారా ఎంతో గుర్తింపు



**మిడిమలపు అక్షిత, విద్యార్థిని**

పీఈటీ రాజయ్య సర్ తోడ్పాటుతో ఎన్సీసీలో జాయిన్ అయ్యాను. జిల్లా కలెక్టర్ సమక్షంలో అనేక సందర్భాల్లో పాల్గొన్న. ఎన్సీసీ ద్వారా నాకెంతో గుర్తింపు లభించింది. ఆ స్ఫూర్తితో రానున్న రోజులలో పోలీస్ అధికారి కావాలని అనుకుంటున్నా.

### కష్టపడి చదివితే కొలువు కష్టమేమీ కాదు.

**బోరగాల అశోక్ ఎస్సై మొగుళ్లపల్లి.**



నేను చిన్నప్పటి నుండి ప్రాథమిక విద్య నుండి పీజీ వరకు ప్రభుత్వ ఉన్నత విద్యాలయాల్లో చదివాను. కొలువు సాధించాలనే ఒకే ఒక లక్ష్యంతో కష్టపడి ఉద్యోగం సాధించాను. కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకునే వారికి భవిష్యత్తు ఉంటుంది. విద్యార్థులు ప్రభుత్వ బడులు అని చిన్నపుచ్చుకోకుండా.. కష్టపడి చదివి ఐఏఎస్, ఐపీఎస్ లు కావాలన్నదే నా ఆకాంక్ష.

### తల్లిదండ్రులు సహకరించాలి

**లింగాల కుమారస్వామి ఎంఈఓ మొగుళ్ళపల్లి,**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా ఎన్నో సదుపాయాలను సమకూర్చింది. సమర్థవంతమైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటున్నారు. కానీ ప్రభుత్వ బడులకు కాకుండా తల్లిదండ్రులు ప్రైవేటు బడులకు పంపడం బాధగా ఉంది. తల్లిదండ్రులు సహకరిస్తే విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటారు.









# అంతులేని విషాదం

- అహ్మదాబాద్‌లో కూలిన ఎయిర్‌ఇండియా విమానం
- మెడికల్ కాలేజీ హాస్టల్ మెస్ పై కూలి పెద్ద పేలుడు
- ఇదే ఫ్లయిట్ లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ
- ఫ్లయిట్ లో 242 మంది ప్రయాణికులు..
- వీరిలో 169 మంది భారతీయులు, మిగతావారు విదేశీయులు..
- 241 మంది మృత్యువాత
- ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: గుజరాత్‌లోని అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లైట్ (నంబర్ ఏఐ బయ్దేల్దరిన కొద్ది నిమిషాలకే మేఘానినగర్ ఘోడాకర్ ప్రాంతంలోని బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలి పేలుడు సంభవించింది. మధ్యాహ్నం 1.39 గంటలకు ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బందితో పాటు 242 మంది ప్రయాణికులతో లండన్ బయల్దేరింది. ప్రమాదంలో మొత్తం 241 మంది వరకు మృత్యువాత పడ్డారు. మృతుల్లో 20 మంది మెడికోలు కూడా ఉన్నట్లు తెలిసింది. విమానాశ్రయంలోని రన్ వే నుంచి టేకాఫ్ అవుతున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకున్నది. ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి దట్టమైన పొగలు అన్ని వైపులా వ్యాపించాయి. ప్రమాదానికి గురైన విమానం వైడ్ బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ అని, ఫ్లయిట్ సుమారు 300 మంది ప్రయాణించేందుకు అనువుగా ఉంటుంది. విమానం 11 ఏళ్లుగా ప్రయాణికులకు సేవలు అందిస్తున్నది. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు చెప్తున్నారు.

### -డీజీసీఏ ప్రకటన ప్రకారం..

ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కూడా స్పందించింది. ఫ్లయిట్ కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు తెలిపింది. సుమిత్‌కు ఎల్టీసీగా 8,200 గంటలు, కో 1,100 గంటల పాటు ఫ్లయిట్ నడిపిన అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాలిలోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఫ్లయిట్ నుంచి ఏటీసీకి అత్యవసర కాల్ వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కొన్ని క్షణాలకు ఫ్లయిట్ కూలిపోయినట్లు పేర్కొంది. మరోవైపు ఎయిర్ ఇండియా 'ఎక్స్' వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ వారు, ఒక కెనడా వాసి ఉన్నట్లు స్పష్టం చేసింది. 1800 5691 444 అనే హాట్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది.

### -రాష్ట్రప్రతి, ప్రధాని దిగ్భ్రాంతి

ప్రమాదం విషయం తెలిసిన వెంటనే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో మాట్లాడారు. ఎయిరిండియా-171 విమాన ఘటనపై ఎయిరిండియా ఛైర్మన్ చంద్రశేఖరన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ప్రధాని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

### భారత్‌లో గతంలో జరిగిన ఫ్లయిట్ ప్రమాదాలు..

- **భారత దేశంలో చివరి ఫ్లైట్ ప్రమాదం 2020లో జరిగింది. విదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను తీసుకొచ్చేందుకు దుబాయ్ నుంచి కోజికోడ్ బయల్దేరిన ఫ్లైట్ లోయలో పడింది. ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయారు.**
- **2010 మే నెలలో కర్ణాటకలోని మంగళూరు విమానాశ్రయంలో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లైట్ ఐఎక్స్ రన్‌వే నుంచి లోయలోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో 158 మంది ప్రయాణికులు మృతిచెందారు.**
- **1996లో సౌదీ అరేబియా ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 763, కజికిస్థాన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 1907 గగనతలంలోనే ఢీకొన్నాయి. ప్రమాదంలో 340 మందికి పైగా ప్రయాణికులు, సిబ్బంది మృత్యువాత పడ్డారు.**



## బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్




బిజినెస్ స్టాండర్డ్ రిపోర్ట్ ప్రకారం బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ అత్యంత అధునాతన విమానాలలో ఒకటి కార్బన్ ఫైబర్-రీన్‌ఫోర్స్డ్ మిశ్రమాలతో నిర్మించబడింది. తక్కువ ఇంధనం పడుతుంది. అధిక తేమ స్థాయిలు, లార్డర్ డిమ్మబుల్ విండోస్, నిశ్శబ్ద క్యాబిన్ లాంటి ఫీచర్స్ దీని సొంతం. 2009లో ప్రవేశపెట్టబడిన 787-8 వేరియంట్, సాధారణంగా 242 మంది ప్రయాణికుల సామర్థ్యం ఉంటుంది. 13,500 కిలోమీటర్లకు పైగా ఎగురుతుంది. అయితే, ఈ విమానం సంవత్సరాలుగా నిరంతర సాంకేతిక, భద్రతా సమస్యలను ఎదుర్కొంటోంది. 2013లో, లిథియం-అయాన్ బ్యాటరీ మంటలకు సంబంధించిన రెండు వేర్వేరు సంఘటనల తర్వాత డ్రీమ్‌లైనర్‌లను మొత్తం ప్రపంచవ్యాప్తంగా నిలిపిశారు. అందులో ఒకటి బోస్టన్‌లో జపాన్ ఎయిర్‌లైన్స్ 787, మరొకటి జపాన్‌లోని ఆల్ నిప్పాన్ ఎయిర్‌వేస్‌కు మిడ్-ఎయిర్ ఎమర్జెన్సీ. బోయింగ్ బ్యాటరీ వ్యవస్థను పునఃరూపకల్పన చేసే వరకు యుఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (FAA) డ్రీమ్‌లైనర్ కార్యకలాపాలను నిలిపివేసింది.

**మొత్తం ప్రయాణికులు : 242**
**భారతీయులు 169**
**బ్రిటన్ పౌరులు 53**
**పోర్చుగల్ 7**
**కెనాడ 1**
**సిబ్బంది : 12**

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915